**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.12-02-2020న బుధవారం ఉదయం గం.11-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/79- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల యొక్క పన్ను బకాయిలు వసూలు చర్యలలో భాగముగా కమీషనరు గారు ది.01-10-2019 అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి బకాయిలు వెంటనే చెల్లించవలసినదిగా కోరిన మీదట అందరు శాఖాధిపతులు ప్రభుత్వ ఆస్తులకు అపరాధ రుసుముతో కలిపి చెల్లించమని కోరుచున్నారని అపరాధ రుసుము (వడ్డీ)ను మాఫీ చేయు పక్షములో సదరు బకాయిల మొత్తమును చెల్లించుటకు వారి శాఖాధిపతులను కోరి చర్యలు తీసుకొనగలమని కమీషనరు గారి దృష్టికి తెచ్చియున్నారు.

అందుపై కమీషనర్ సదరు ప్రతిపాదనను లేఖ ద్వారా కోరియున్నారు. దీనిపై రీజనల్ మేనేజర్ APSRTC విజయవాడ వారు వారికి సంబంధించిన ఆస్తులకు ది.01-10-2015 నుండి 31-03-2018 వరకు మరియు 01-04-2018 నుండి 31-03-2019 (వడ్డీ)ను మాఫీ చేసిన యెడల పన్ను చెల్లించగలవారమనియు వారి అంగీకారమును ది.18-10-2019న లేఖ నెంబర్ P2/793/011/2011RM ద్వారా తెలియచేసినారు. ప్రస్తుతము APSRTC పేరు మీద ఉన్న ఆస్తులు బకాయిల వివరములు ఈ క్రింద తెలియచేయటమైనది.

| Sl. No. | Name | Assessment | Period | Interest | Half Year Tax | Total Tax |
|---|---|---|---|---|---|---|
| 1 | APSRTC BUS STATION COMP. | 1073122784 | 17-18/2- to 19-20/2 | 8,89,814 | 52,81,614 | 61,71,428 |
| 2 | APSRTC BUS STATION COMP. | 1073202922 | 17-18/2 to 19-20/2 | 30,265 | 1,79,711 | 2,09,976 |
| 3 | APSRTC BUS STATION COMP. | 1073202923 | 17-18/2 to 19-20/2 | 18,196 | 1,08,000 | 1,26,196 |
| 4 | APSRTC BUS STATION COMP. | 1073203035 | 17-18/2 to 19-20/2 | 52,561 | 76,872 | 3,64,660 |
| 5 | CHIEF PERSONAL MANAGER APSTRC CORPORATE OFFICE | 1073211424 | 2018-2019/2 to 20192020/2 | 25,813 | 4,78,370 | 5,04,183 |
| 6 | CHIEF PERSONAL MANAGER APSTRC CORPORATE OFFICE | 1073211404 | 2018-2019/2 to 20192020/2 | 27,708 | 4,59,058 | 4,86,766 |
| 7 | CHIEF PERSONAL MANAGER APSTRC CORPORATE OFFICE | 1073211423 | 2018-2019/2 to 20192020/2 | 27,682 | 3,81,049 | 4,08,731 |
| | | | | **1072039** | **6964674** | **7767757** |

పై పట్టిక ననుసరించి APSRTC వారికి గల 7 అసెస్మెంట్ లకు గాను 17-18/2- to 19-20/2 కాలమునకు ఉన్న బకాయిలపై ప్రస్తుతము వడ్డీ రూ.10,72,039/- ది.09-01-20 నాటికి కంప్యూటర్ డేటా నందు కలదు. APSRTC ఒక ప్రభుత్వ రంగ సంస్థ. అందులో భాగముగా రీజనల్ మేనేజర్, APSRTC, విజయవాడ వారు వడ్డీ మాఫీ కోరినారు.

పై విషయముల దృష్ట్యా APSRTC వారికి విజయవాడ పరిధి నందు Circle-3 నందు గల 7 అసెస్మెంట్ల తాలూకా బకాయిలు మరియు వడ్డీ పెరసి రూ.77,67,567/-లు నుండి రూ.1072039/- లపై పట్టికలో తెలియచేసిన విధముగా వడ్డీని మాఫీ చేయుటకు ఆఫీసు వారు కోరుచున్న సూచన చదవటమైనది.

(Rc.A13-106425/2018)

2/80- Read the G.O.Ms.No.37, Finance (FMU – TR & B) Department, Dt.07-03-2016 in which the Government issued orders fixing the rent of Rs.15/- per Sft. payable to the private buildings taken by the Government on hire on lease.

As per the Government orders, in Vijayawada Municipal Corporation limits 286 Ward Secretariats have to be established and out of them, most of the Ward Secretariats were established in the VMC & Government buildings and the remaining 43 Ward Secretariats were arranged in private buildings as mentioned in the table below and some of the owners demanded for payment of rent from Rs.16/- to Rs.19/- per Sft. and 2 months rent as advance. Accordingly, agreements were also entered with the respective private building owners for a period of 2 years lease.

| Sl. No. | Circle No. | No.of Private Buildings |
|---|---|---|
| 1 | Circle-I | 8 |
| 2 | Circle-II | 20 |
| 3 | Circle-III | 15 |
| | Total: | 43 |

Therefore, the action taken by the Vijayawada Municipal Corporation in entering into the agreements with the private building owners for a period of 2 years on lease from the date of entering into the agreement on payment of 2 months rent as advance and for payment of rent i.e., from Rs.16/- to Rs.19/- per Sft. as the case may be and to pay the balance of rent beyond the rate fixed by the Government, from the general funds of VMC.

(N2-140977/2019 – E.No.822827)

3/81- విజయవాడ బీసెంట్ రోడ్ లోని R 900 క్లాత్ షో రూమ్ లో ది. 06.12.2019 న జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టానికి దారితీసింది ప్రాథమిక అగ్నిమాపక పరికరాలు లేకపోవడం మరియు అగ్నిమాపక భద్రతా అవగాహన లేకపోవడం కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది.

ఇలాంటివి మరల జరగకుండా కొన్ని చర్యలు తీసుకొనవచ్చును, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లోని 1076.4 చదరపు అడుగుల (100 చదరపు మీటర్లు) కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వాణిజ్య భవనాలు / ఆక్యుపెన్సీలు / షాపులు కనిష్ట అగ్నిమాపక వ్యవస్థలను అందించవచ్చును. మంటలను ఆర్పుటకు ( కార్బన్ డయాక్సైడ్ (CO2) రకం

కనిష్ట 4.5 కిలోల సామర్థ్యం మరియు 5 కిలోల సామర్థ్యం గల ఒక ఎబిసి రకం అగ్నిమాపక యంత్రాలను సిఫార్సు చేయవచ్చును.

| క్రమ సంఖ్య | భవనం మొత్తం నిర్మించిన ప్రాంతం | Co2 రకం ఆర్పివేయుటకు (కనిష్టంగా 4.5 కిలోల సామర్థ్యం) | ఎబిసి రకం (కనిష్టంగా 5 కిలోల సామర్థ్యం) | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 101-200 Sq.Meters | 01 | 01 | 02 |
| 2 | 201-400 Sq.Meters | 01 | 02 | 03 |
| 3 | 401-600 Sq.Meters | 01 | 03 | 04 |
| 4 | 601-800 Sq.Meters | 01 | 04 | 05 |
| 5 | 801-1000 Sq.Meters | 01 | 05 | 06 |
| 6 | 1001-1200Sq.Meters | 02 | 06 | 08 |
| 7 | 1201-1400 Sq.Meters | 02 | 07 | 09 |
| 8 | 1401-1600Sq.Meters | 02 | 08 | 10 |
| 9 | 1601-1800 Sq.Meters | 02 | 09 | 11 |
| 10 | 1801-2000 Sq.Meters | 02 | 10 | 12 |

ప్రతి అదనపు 200 చదరపు మీటర్లు నిర్మించిన ప్రాంతానికి, 01 నంబర్ ఎబిసి రకం 5 కిలోల సామర్థ్యం గలది మరియు 1000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అదనంగా, 01 నంబర్ కార్బన్ డయాక్సైడ్ రకం (కనిష్టంగా 4.5 కిలోల సామర్థ్యం) గలది మంటలను ఆర్పుతుంది.

(ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించిన మంటలను ఆర్పుటకు కార్బన్ డయాక్సైడ్ రకం మరియు ఘన, ద్రవ మరియు వాయువుల వల్ల సంభవించిన మంటలను ఆర్పుటకు ఎబిసి రకం ఉపయోగపడుతుంది).

పైన తెలిపిన షరతులను అన్ని రకాల షాపులు, దుకాణాలు, మార్కెట్ మరియు డిపార్టుమెంటల్ దుకాణాలకు వాణిజ్య లైసెన్స్ జారీ చేసేటప్పుడు తప్పనిసరిగా పాటించాలని తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

**(ఆర్ సి.**04/FPW/VMC/2020)

4/82- Read the Office note for according permission for usage of Gandhinagar, Anna Canteen premises to M/s.Amrtha Hastam Charitable Trust, Vijayawada being a partner with VMC for the 'Goru Mudda' initiative and for distribution of food to the poor for a period of one year from 25-12-2019 to 24-12-2020.
(N2-143711/2019)

5/83- Read the office note for calling tenders for the supply of refreshments to the 2,250 of 10th Class students who studied in 29 Vijayawada Municipal Corporation High Schools in the evening time. The following Committee for formed for finalization of tenders.

Committee Members:

1) Superintending Engineer (Projects)
2) Examiner of Accounts
3) Estate Officer
4) Deputy Educational Officer

Tenders were opened before the Committee Members and 6 tenders were received and comparative statement as is follows.

| Sl. No. | Name of the Tenderer | EMD Rs. | In Sealed Tender offered amount Rs. | In Open Auction offered amount Rs. |
|---|---|---|---|---|
| 1 | Sk.Raheem | 1,00,000/- | 31/- | 38.90/- |
| 2 | M.Kishore | 1,00,000/- | 25/- | 29/- |
| 3 | **M/s.Modern Chai** | 1,00,000/- | **24/-** | 33/- |
| 4 | M/s.Navarang Cool Drinks | 1,00,000/- | - | 34/- |
| 5 | M/s.Hotel Annapurna | 1,00,000/- | - | 31/- |
| 6 | M/s.Sri Mahadeva Green Park | 1,00,000/- | Not participated | 32/- |

As per the comparative statement M/s.Modern Chai, Vijayawada have quoted less Rs.24/- per person. For 2,250 students for 71 days the total cost will be arrives Rs.38,34,000/- and the same may be paid from the VMC general funds and accept the lowest tender of M/s.Modern Chai, Vijayawada.
(K2-104745/2012 – E.No.830313)

6/84- విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో నందు, వివిధ ఉద్యానవనాలలో, బయో మెథనైజేషన్ ప్లాంట్ నందు **పాత మరియు పనికిరాని వివిధ స్క్రాప్ మెటీరియల్స్** ఉపయోగంలోలేని హుక్ లోడర్ డబ్బాలు మొదలైనవి ప్రభుత్వం వారిచే నిర్దేశించబడిన శాస్త్రీయ పద్ధతిపై మొత్తం స్క్రాప్ ను 31,000 కిలోలుగా నిర్ధారించి రూ.5,58,000/- మొత్తమును నగరపాలక సంస్థ అప్సెట్ విలువగా నిర్ణయించడం జరిగినది. సదరు స్క్రాప్ ను వేలము వేయుటకు గాను ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ అయిన M/s MSTC, Ltd., వారిచే ఆన్ లైన్ ద్వారా వేలము వెయ్యవలసినదిగా కోరడమైనది. స్క్రాప్ యొక్క వివరములను ఈ క్రింద విధముగా చూపబడినవి.

| సీ. నెంబర్ | అంశాల వివరణ | పరిమాణం సుమారు | మొత్తం కిలోలు | ప్రతిపాదిత రేటు ఒక కేజీ గాను రూ.లలో | మొత్తం విలువ రూ.లలో | |
|---|---|---|---|---|---|---|
| **1** | **ఉపయోగించని ఐరన్ స్క్రాప్ మెటీరియల్స్ 1 లాట్** | | | | | |
| | ఐరన్ స్క్రాప్ మెటీరియల్ వెహికల్ డిపో | 10,000కిలోలు (సుమారు) | | | | |
| | మెథనైజేషన్ ప్లాంట్ నందు పాత ఉపయోగించని ఐరన్ మెటీరియల్ | 3,000కిలోలు (సుమారు) | | | | |
| | వివిధ ఉద్యానవనాలలో పాత ఉపయోగించని ఆట అంశాలు | 6,000కిలోలు (సుమారు) | | | | |
| | పాత ఉపయోగించని హుక్ లోడర్ డబ్బాలు (6 నెం. X ఒక బాక్స్ 2000 కిలోలు) | 12,000కిలోలు (సుమారు) | | | | |
| | **మొత్తం పరిమాణం** | | **31,000 కిలోలు** | 18 | 558000.00 | |
| | **మొత్తము విలువ** | | | | | **5,58,000.00** |

అందుపై ఆన్ లైన్ ద్వారా M/s MSTC, Ltd., ది.28-01-2020 జరిపిన వేలము నందు M/s. శ్రీ గణేష్ స్టీల్స్, విజయవాడ వారు రూ.5,71,002/- అధిక మొత్తములో కోడ్ చేయడమైనది.

కావున, ఆన్ లైన్ ద్వారా ఆక్షన్ నందు M/s శ్రీ గణేష్ స్టీల్స్, విజయవాడ వారు అధిక మొత్తము కోడ్ చేసినందున సదరు వేలమును రూ.5,71,002/-లకు M/s.శ్రీ గణేష్ స్టీల్స్, విజయవాడ వారికి ఖరారు చేయు నిమిత్తము నున్నూ మరియు వర్క్ ఆర్డర్ ఇచ్చుటకు మరియు పనికిరాని ఐరన్ స్క్రాప్ మెటీరియల్ ను ఎస్టిమేషన్ కన్నా ఎక్కువ వచ్చిన యెడల కోడ్ చేసిన మొత్తముపై ఒక కిలోకు రూ.18.42 పై చొప్పున వారికి ఇచ్చుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.

(Rc.V1-115076/19)

7/85- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలో ఉన్న నాలుగవ డివిజన్ లోని యారం వారి వీధి నందు కమ్యూనిటీ హాల్ నిర్మించటమయినది. సదరు కమ్యూనిటీ హాల్ ముందు భాగము నందు ప్రహరీ గోడ లేకపోవుటవలన సదరు కమ్యూనిటీ హాల్ నందు అనధికారముగా వాహనములు నిలుపుచున్నారు మరియు లోపల భాగమునందు ఖాళీ స్థలము నందు పిచ్చి మొక్కలు పెరుగుచున్నవి. సదరు కమ్యూనిటీ హాల్ ను నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ గారు మరియు ఇతర అధికారులు సందర్శించి సదరు కమ్యూనిటీ హాల్ నకు కాంపౌండ్ వాల్ నిర్మించి బిల్డింగ్ చుట్టూ ఉన్న ఖాళీ స్థలము నందు టైల్స్ అతికించవలసినదిగా అదేశములు ఇచ్చినారు. సదరు ఆదేశానుసారము ముందు భాగమున కాంపౌండ్ వాల్ నిర్మించి గేట్లు ఏర్పాటు చేసి లోపల భాగమునకు టైల్స్ అతికించుటకు సదరు అంచనాలు మొత్తము రూ.29,83,000.00 తో తయారు చేయటమైనది. సదరు కావలసిన మొత్తము రూ 29,83,000.00 విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(RC.EE-III - 143289/2019 )

8/86- విజయవాడ నగరపాలక సంస్థ, ప్రజారోగ్యశాఖకు సంబంధించి ది.01.04.2019 తేదీకి ముందు ధరఖాస్తు చేయబడిన మెడికల్ రీయంబర్సుమెంటు బిల్సు, అన్ని సీట్లకు సంబంధించిన మొత్తం 16 బిల్సు, స్క్రూటినీ నిమిత్తము Dr.N.T.R.Vaidya Seva Trust, Guntur, Dr.Y.S.R. Aarogyasri Health Care Trust, Guntur, Superintendent, Government General Hospital, Vijayawada, పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు, G.O.Ms.No.74, HM&FW(K1) Dept., Dt.15.03.2005 / G.O.Ms.No.180, HM&FW(K1) Dept., dt.11-05-2006 / G.O.Ms.No.105 HM&FW (K1) Dept. dt.09-04-2007 / G.O.Ms.No.68 HM&FW(K1) Dept. dt.28-03-2011 ప్రకారము చెల్లించవచ్చునని వారి లేఖల ద్వారా తెలియజేయడమైనదని తెలియచేసి వున్నారు.

సదరు మెడికల్ రీయింబర్సుమెంటు బిల్లుల వివరములు ఈ దిగువ చూపిన విధముగా పొందుపరచటమైనది.

| *Sl. No.* | *File No.* | *Name of the Applicant* | *Date of Application* | *Hospital Name-Sanctioned of Date* | *Amount of Rs.* |
|---|---|---|---|---|---|
| 1 | F3-122621/2019 | K.Subhash Chandra Bose, Rtd, S.I., PPO No.1510 | 11.07.2019 | Dr. Y.S.R. Aarogyasri Health Care Trust, Guntur, Dt.30.08.2019 | 1,00,000/- |
| 2 | F3-112992/2019 | B.Lakshmi, Rtd.PHW, PPO No.4173 | 01.05.2019 | Dr.G.Nanchaiah, M.S., i/c, Superintendent, Government General Hospital, Vijayawada, dt. 22.07.2019 | 27,500/- |
| 3 | F3-1214521/2019 | P.Jayapradha, Family Pension, PPONo.4083 | 12.07.2019 | Dr. Y.S.R. Aarogyasri Health Care Trust, Guntur, dt.30.08.2019 | 38,278/- |
| 4 | F3-107476/2019 | N.Kanakaiah, Rtd, PHW, PPO No.3000 | 12.07.2019 | Dr. Y.S.R. Aarogyasri Health Care Trust, Guntur, dt.30.08.2019 | 1,00,000/- |
| 5 | F12-142558/2017 | S.Vijayalakshmi, PHW, Code No. 3444. | 06.11.2017 | Dr.N.T.R.Vaidya Seva Trust, Guntur, dt.08.02.2019 | 2,00,000/- |
| 6 | F12-104595/2018 | S.Vijayalakshmi, PHW, Code No. 3444. | 19.2.2018 | Dr.N.T.R.Vaidya Seva Trust, Guntur, dt.21.01.2019 | 1,08,540/- |
| 7 | F12-138624/18 | S.Yellarao, H/o Late S.Vijayalakshmi, PHW, Code No. 3444 | 29.10.2018 | Dr.N.T.R.Vaidya Seva Trust, Guntur, dt.14.5.2019 | 1,50,812/- |
| 8 | F12-107333/2019 | T.Ramanamma, PHW, Code No.2158. | 20.02.2019 | Dr. Y.S.R. Aarogyasri Health Care Trust, Guntur, dt.18.06.2019 | 2,00,000/- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 9 | F13-133839/2018 | K.Venkateswara Rao, Driver, Code No.3875 | 10.09.2018 | Dr.N.T.R.Vaidya Seva Trust, Guntur, dt.01.05.2019 | 50,778/- |
| 10 | F5-103311/2019 | M.Chengal Rao M/o .P.Samrajyam, Code No. 3886 | 29.1.2019 | Dr.S.Babulal, MD, Superintendent, Government General Hospital, Vijayawada, dt. 10.06.2019 | 33,500/- |
| 11 | F5-103310/2019 | M.Chengal Rao M/o .P.Samrajyam, Code No. 3886 | 29.1.2019 | Dr. Y.S.R. Aarogyasri Health Care Trust, Guntur, dt.09.10.2019 | 1,00,000/- |
| 12 | F1-100975/2019 | P.Durga Annapurna, Pharmacist, CodeNo.3667 | 09.01.2019 | Dr.S.Babulal, MD, Superintendent, Government General Hospital, Vijayawada, dt. 11.06.2019 | 30,000/- |
| 13 | F1-108645/2019 | Dr.Ch.Babu Srinivasan, Medical Officer, Code No.5103 | 28.02.2019 | Dr. Y.S.R. Aarogyasri Health Care Trust, Guntur, dt.28.06.2019 | 2,00,000/- |
| 14 | F1-115423/2019 | B.Jawahar Babu, MNO, Code No.0 529 | 30.07.2018 | Dr.N.T.R.Vaidya Seva Trust, Guntur, dt.15.05.2019 | 57,479/- |
| 15 | F2-138400/2017 | Sk.Kasimpeera, S.M. Coe No.5063 | 13.02.2017 | Dr.N.T.R.Vaidya Seva Trust, Guntur, dt.08.4.2019 | 1,05,225/- |
| 16 | F2-129106/2018 | M.M.Khureshi, S.M. Code No.4423 | 26.07.2018 | Dr.S.Babulal, MD, Superintendent, Government General Hospital, Vijayawada, dt.10.01.2019 | 10,000/- |

పైన తెలిపిన బిల్లులను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ పద్దు నుండి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీస్ వారి సూచన చదవడమైనది.

(RC.F3-121452/2019)

9/87- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని లంబాడి పేట మున్సిపల్ డిస్పెన్సరీ నందు డాక్టర్ వై. రమేష్ (ఆయుర్వేదిక్)ను కాంట్రాక్ట్ పద్ధతి పై ప్రభుత్వము వారి ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి నెం.832 తేది 15-02-2002 ప్రకారము నియమించడము జరిగినది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.2, తేది.06-04-2017 ప్రకారం సదరు డాక్టర్ గారి సర్వీసులను 01-04-2017 నుండి 31-03-2018 వరకు పొడిగించడమైనది. తదుపరి అతని యొక్క సర్వీసులు అత్యవసరమైనందున ది.01-04-2018 నుండి 31-03-2019 వరకు ఆ తదుపరి ది.01-04-2019 నుండి 31-03-2020 వరకు వినియోగించుకొని వారికి వేతనములు చెల్లించుట జరుగుచున్నది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.83, తేది.21-12-2019 ప్రకారము సదరు డాక్టర్ వై.రమేష్ (ఆయుర్వేదిక్) డాక్టరు గారికి ప్రభుత్వము వారి ఉత్తర్వులు జి.ఓ.యం.ఎస్.నెం.27 HM & FW (G1) డిపార్ట్ మెంట్, తేది.16-03-2018 ప్రకారము రూ.18,000/-ల నుండి రూ.27,000/-లకు పెంచి చెల్లించుట జరుగుచున్నది.

డాక్టర్ వై.రమేష్ (ఆయుర్వేదిక్) యొక్క సర్వీసులు అత్యవసరమైనందున ఆయన సర్వీసులను ది.01-04-2018 నుండి 31-03-2020 వరకు వినియోగించుకొని వేతనములు చెల్లించుచున్న విషయములలో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను క్రమబద్దీకరించవలసినదిగా మరియు మరియొక సంవత్సరము అనగా ది.01-04-2020 నుండి 31-03-2021 వరకు నెలకు రూ.27,000/-ల చొప్పున వేతనముగా చెల్లించుటకు, అందులకు అగు వ్యయము 2020-2021 సంవత్సరము బడ్జెట్ అంచనాల యందు కాంట్రాక్టు సిబ్బంది వేతనముల క్రింద చూపబడిన ప్రొవిజను నుండి చెల్లించుటకు స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-104587/2010)

10/88- డైరెక్టర్ అఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు కుమారి పోతుమూడి సంధ్యారాణి డిప్లొమా అప్రెంటిస్. అప్రెంటిస్ చట్టం 1961 ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక శాఖకు కేటాయించినారు. కుమారి పోతుమూడి సంధ్యారాణి డిప్లొమా అప్రెంటిస్ ది 22.11.2018 నుండి పట్టణ ప్రణాళిక శాఖలో పని చేయుచున్నారు. ఆమెకు విజయవాడ నగరంలోని ప్రకటనల బోర్డులు సర్వే, ప్రకటనల పన్ను వసూలు వర్క్ అప్పగించడమైనది. ఆమెకు ప్రకటనల బోర్డులు అనధికార / అధికార వాటిపై ప్రకటనల పన్ను పై అవగాహన ఉన్నది. ఆమె డిప్లొమా అప్రెంటిస్ గడువు ది: 21.11.2019తో ముగిసినది. డైరెక్టర్ అఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్ వారు తమ లేఖ నెం.5287/2018, తేది:2.12.2018లో డిప్లొమా అప్రెంటిస్ లను మరొక సంవత్సరం పొడిగించుటకు వీలు లేదని తెలిపియున్నారు.

కుమారి పోతుమూడి సంధ్యారాణి ప్రకటన పన్ను వసూలు పై ఈ క్రింది అంశాలపై వర్క్ చేయుచున్నారు.

1. ప్రకటనల బోర్డుల సర్వే
2. ప్రకటనల పన్ను డిమాండ్ రూపొందించుట.
3. డేటా ఎంట్రీ
4. అప్పగించిన ఇతర వర్క్స్

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రకటనల పన్ను వసూలు, డిమాండ్ రూపొందించుట, అనధికార బోర్డులు, అనుమతి పొందిన బోర్డుల వివరాలు సేకరించే వర్క్ మరియు ప్రకటనల ఏజెన్సీలు సమర్పించిన ప్రకటనల బోర్డుల తనిఖీ మొదలైన వర్క్స్ ఉన్నందున కుమారి పోతుమూడి సంధ్యారాణి, డిప్లొమా అప్రెంటిస్ ను ది: 22.11.2019 నుండి మరొక సంవత్సర కాలమునకు నెలకు రూ.14,190/- ల స్టై ఫండ్ విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటపై అప్రెంటిస్ గా కాల పరిమితి పొడిగించుటకు మరియు మొత్తం సంవత్సరం కాలం స్టైఫండ్ రూ.1,70,280/- మంజూరు చేయుటకు స్థాయీ సంఘం వారి ఆమోదము కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.

(ఆర్.సి.జి2.122963/17)

11/89- G.O.Ms.No.379 MA&UD Department, dt.23-11-2018 అనుసరించి రాష్ట్ర ప్రభుత్వము వారు స్వయం సహాయక సంఘాలను (SHGs) మరియు వాటి సమాఖ్యలను బలోపేతము చేయుచున్న రిసోర్స్ పర్సన్స్ (RPs) కు ఆర్థిక సహాయము చేయు నిమిత్తము ఒక్కొక్కరికి నెలకు రూ.3,000/-లను గౌరవ వేతనముగా నిర్ణయించి మెప్మా వారిని సమాఖ్యల ద్వారా ది.01-11-2018 నుండి చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ, UCD విభాగము పర్యవేక్షణలో నిర్వహించబడుచున్న 434 స్లమ్ స్థాయి సమాఖ్య (SLFs) ల క్షేత్ర పరిశీలన తదుపరి 418 సమాఖ్యలు సక్రమముగా నిర్వహించబడుచున్నందున, సదరు సమాఖ్యల రిసోర్స్ పర్సన్స్ యొక్క వివరములు ఆన్ లైన్ నందు నమోదు చేయగా, వారికి మార్చి-2019 వరకు గౌరవ వేతనము @ రూ.3,000/- లు చొప్పున 418 రిసోర్స్ పర్సన్స్ కు సమాఖ్యల ద్వారా మెప్మా వారు చెల్లించియున్నారు. ఏప్రియల్-2019 నుండి గౌరవ వేతనమును మెప్మా వారు ఇప్పటి వరకు చెల్లించనందున, రిసోర్స్ పర్సన్స్ యొక్క ఆర్థిక పరిస్థితులను పరిగణన లోనికి తీసుకొని, ముందుగా వారికి ఏప్రియల్-2019 నుండి జూన్-2019 వరకు 3 నెలల గౌరవ వేతనమును ఈ క్రింది తెలియజేసిన విధముగా చెల్లించవలసియున్నది.

| S.No. | Month | No. of Resource Persons | Honorarium Per Month Rs. | Total Honorarium Rs. |
|---|---|---|---|---|
| 1 | April-2019 | 418 | 3,000 | 12,54,000 |
| 2 | May-2019 | 418 | 3,000 | 12,54,000 |
| 3 | June-2019 | 418 | 3,000 | 12,54,000 |
| **TOTAL Rs.** | | | | **37,62,000** |

పై పట్టికలో తెలియజేసిన విధముగా రూ.37,62,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు ఆ తదుపరి మెప్మా వారు పంపిన నిధుల నుండి తిరిగి జమచేసుకొనుటకు (Reimbursement) అనుమతించవలసినదిగా స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.U1-101132/2020)

12/90- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 18 రెసిడెన్షియల్ వెల్ఫేర్ కాలనీలలో పారిశుద్ధ్య పని నిమిత్తం 41 మంది పనివారలను వారే నియమించుకొని, అందుకు అగు మొత్తము వ్యయములో కార్పోరేషన్ వారు 50% మరియు కాలనీ వారు 50% కంట్రిబ్యూషన్ చొప్పున పనివారలకు వేతనములు చెల్లించుట జరుగుచున్నది. స్థాయీ సంఘము వారి తీర్మానం నెం.359, ది.08-11-2017 ప్రకారము వారి వేతనము రూ.6,700/-ల నుండి రూ.11,000/-లకు పెంచుతూ, ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు అగు వ్యయము మొత్తములో నగరపాలక సంస్థ వారి 50% వ్యయము రూ.8,44,200/-లు మంజూరు చేయడమైనది. తదుపరి సదరు తీర్మానము ప్రకారము ది.01-04-2018 నుండి 31-03-2019 వరకు, 01-04-2019 నుండి 31-03-2020 వరకు కొనసాగించడము జరుగుచున్నది.

సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్ధీకరించవలసినదిగా (Ratify) కోరడమైనది. తదుపరి 01-04-2020 నుండి 31-03-2021 వరకు సదరు పారిశుద్ధ్య సిబ్బందికి ఒక్కొక్కరికి నెలకు రూ.11,000/- చొప్పున వేతనం చెల్లించుటకు మరియు ESI (Employer Share 3.25%) మరియు EPF (Employer Share 13%)లు కూడా వర్తింపచేసిన యెడల, ఈ దిగువ చూపిన విధముగా ది.01-04-2020 నుండి ది.31-03-2021 వరకు నగరపాలక సంస్థ వారి షేర్ 50% నిమిత్తము వ్యయము చేయవలసియున్నది.

1) 18 వివిధ రెసిడెన్షియల్ కాలనీలలో ప్రస్తుతం పని చేయుచున్న మొత్తం శానిటేషన్ వర్కర్ల సంఖ్య - 41 మంది.

| | | |
|---|---|---|
| 2) | ఒక్కొక్క శానిటేషన్ వర్కరుకు నెలకు చెల్లించుటకు ప్రతిపాదించిన మొత్తం | రూ. 11,000/- |
| 3) | ఒక నెలకు అగు వ్యయము | రూ. 4,51,000/- |
| 4) | 12 నెలల కాలమునకు అగు మొత్తం వ్యయం | రూ. 54,12,000/- |
| 5) | ESI 3.25% ఎంప్లాయర్ షేర్ క్రింద అగు మొత్తం | రూ. 1,75,890/- |
| 6) | EPF 13% ఎంప్లాయర్ షేర్ క్రింద అగు మొత్తం | రూ. 7,03,560/- |
| 7) | ESI/EPF లతో కలిపి వ్యయమగు మొత్తం | రూ. 62,91,450/- |
| 8) | రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 50% కంట్రిబ్యూషన్ | రూ. 31,45,725/- |
| 9) | నగరపాలక సంస్థ వారు చెల్లించు 50% మొత్తం | రూ. 31,45,725/- |

కావున, 18 రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ల వారి ద్వారా 50% కంట్రిబ్యూషన్ తో 41మంది శానిటేషన్ వర్కర్లను ది.01-04-2020 నుండి ది.31-03-2021 వరకు కొనసాగించుటకు అనుమతి కొరకు మరియు అందుకు నగరపాలక సంస్థ 50% వాటా నిమిత్తము సంవత్సరమునకు అగు వ్యయము రూ.31,45,725/-లు మంజూరు చేయవలసినదిగాను సదరు వ్యయమును 2020-2021 బడ్జెట్ అంచనాలలో చూపబడిన రూ.50,00,000/-ల నుండి చెల్లించుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F2-114064/15)

13/91- విజయవాడ నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రాజెక్ట్ డివిజన్-1 సెక్షన్ నందు JnNURM-BSUP హౌసింగ్ ప్రాజెక్ట్స్ క్రింద 3136 ఇళ్ళ నిర్మాణము మరియు ప్రాజెక్ట్ డివిజన్-3 సెక్షన్ నందు పార్కుల అభివృద్ధి, వాటి నిర్వహణ పనులు జరుగుచున్నవి. ఈ రెండు సెక్షన్ల నందు గల ముగ్గురు అసిస్టెంట్ ఇంజనీర్లకు సహాయకులుగా పనిచేయుచూ ప్రస్తుతం వున్న టెక్నికల్-7, నాన్ టెక్నికల్-5 మొత్తము 12 మంది వర్క్ ఇన్స్పెక్టర్ల యొక్క కాలపరిమితి స్థాయీ సంఘము వారి తీర్మానము SCR.No.3&4, తేది.31-05-2019 ననుసరించి ది.01-04-2019 నుండి 31-03-2020 వరకు మంజూరు కలదు. ఈ కాలపరిమితి ది.31-03-2020 నాటికి ముగియుచున్నందు వలన, ప్రస్తుతం వీరి సేవలు మరియొక సంవత్సర కాలమునకు అవసరమై ఉన్నవి.

ప్రస్తుతం, JnNURM-BSUP పథకము క్రింద అజిత్ సింగ్ నగర్, జక్కంపూడి, కబేళా మరియు న్యూరాజరాజేశ్వరి పేట నందు మొత్తము 3136 ఇళ్ళ నిర్మాణము మరియు వాటి మౌళిక సదుపాయాల పనులు ప్రాజెక్ట్ డివిజన్-1 ద్వారా పురోగతిలో వున్నవి. విజయవాడ నగరపాలక సంస్థ యొక్క ఖాళీ స్థలములలో పార్కులు అభివృద్ధి చేయుట మరియు పార్కుల నిర్వహణ పనులు ప్రాజెక్ట్ డివిజన్-3 సెక్షన్ ద్వారా జరుగుచున్నవి. ఈ పనులన్నింటికి వర్క్ ఇన్స్పెక్టర్ల యొక్క సేవలు మరియొక సంవత్సర కాలమునకు అవసరమైయున్నవి.

కావున, 12 మంది టెక్నికల్ & నాన్ టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్ల యొక్క సేవలను మరియొక సంవత్సర కాలమునకు అనగా ది.01-04-2020 నుండి 31-03-2021 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై తీసుకొను నిమిత్తము తయారు చేయబడిన అంచనాలు మొత్తము రూ.24.01 లక్షలు మంజూరు చేయు నిమిత్తము, ఆ ఖర్చును 2020-21 సం. జనరల్ బడ్జెట్ నుండి చెల్లించుట కొరకు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E12-103626/2020)

14/92- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో ఎర్రకట్ట కేదారేశ్వర పేట ఎలివేటెడ్ సర్వీసు రిజర్వాయర్లు రోడ్డు మార్జిను వద్ద గల ఖాళీ స్థలము ఆక్రమణలు, అసాంఘిక కార్యక్రమములు నిరోధించుటకు గాను, ఆ చుట్టుప్రక్కల నివసించు ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశముగా ఏర్పాటు చేయుటకు ఒక పార్కు అభివృద్ధి చేయవలసినదిగా గౌ. దేవాదాయ శాఖామాత్యులు వారు కోరియున్నారు.

అందుపై, సదరు ఖాళీ స్థలమును పార్కుగా అభివృద్ధి చేయుటకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనరీ కార్పోరేషన్ వారి ద్వారా తయారు చేయబడిన డిజైన్స్ ననుసరించి, రూ.35.50 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

సదరు అంచనాల విలువ రూ.35.50 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు, సదరు పనికి టెండర్లు పిలుచుటలో స్పెషల్ ఆఫీసర్ వారి అనుమతితో ముందుగా తీసుకున్న ఆఫీసు చర్యలు ధృవీకరించవలసినదిగా స్టాండింగ్ కమిటీ వారిని కోరడమైనది.

(Rc.EE-PD-III – 101992/2020)

15/93- విజయవాడ నగరపాలక సంస్థలోని 42వ వార్డు నందలి అసెస్మెంట్ నెం.110595(OLD), CDMA ERP No.1073045121 శ్రీ శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ పేరున గల ఆస్థికి ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.1,52,353/-ల నుండి రూ.2,17,370/-లకు 06-07-2011న గల నోటీసు ద్వారా ఆస్థి పన్ను పెంచుట జరిగినది. సదరు పెంపుదలపై ఆస్థి యజమాని కోర్టు నందు CMA No.131/2011 కేసును వేయగా గౌరవ కోర్టు వారు ది.10-09-2014వ తేదీన సదరు కేసును అనుమతిస్తూ నగరపాలక సంస్థ వారిచే జారీ చేయబడిన 29-09-2011న గల ఎండార్సుమెంటు కొట్టి వేసినారు మరియు ఆస్థి పన్ను రివైజ్ చేయువరకు పాత పన్నును చెల్లించవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు.

సదరు CMA No.131/2011 లోని కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.1,52,353/-లు చెల్లించవలసినదిగా ది.22-09-2015వ తేదీన నోటీసు జారీ చేయడమైనది. కావున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను డిమాండును ఈ క్రింది పట్టికలో పేర్కొన్న విధముగా సరిచేయుటకు గాను ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | కాల వ్యవధి | DCB ప్రకారము ఉన్న పన్ను | CMA NO.131/2011 లోని కోర్టు ఉత్తర్వుల మేరకు సరిచేయవలసిన పన్ను | చెల్లించిన పన్ను | చెల్లించ వలసిన పన్ను | DCB ప్రకారం చెల్లించవలసి న వడ్డీ | తదుపరి కాలమునకు సర్దుబాటు చేయవలసిన అదనముగా చెల్లించిన పన్ను | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 2016-2017/2 | 2,01,100 | 1,52,803 | 2,01,100 | 0 | 0 | 48,297 | |
| 2 | 2017-2018/1 | 2,01,100 | 1,52,803 | 2,01,100 | 0 | 0 | 48,297 | |
| 3 | 2017-2018/2 | 2,01,100 | 1,52,803 | 2,01,100 | 0 | 0 | 48,297 | |
| 4 | 2018-2019/1 | 2,01,100 | 1,52,803 | 1,20,693 | 32,110 | 27,336 | 0 | |
| 5 | 2018-2019/2 | 2,01,100 | 1,52,803 | 0 | 1,52,803 | 44,242 | 0 | |
| 6 | 2019-2020/1 | 2,01,100 | 1,52,803 | 1,52,803 | 0 | 20,110 | 0 | DD No.005116, తేది.28-10-2019 ద్వారా రూ.3,05,606/- చెల్లించినారు. |
| 7 | 2019-2020/2 | 2,01,100 | 1,52,803 | 1,52,803 | 0 | 0 | 0 | |
| **TOTAL** | | 14,07,700 | 10,69,621 | 10,29,599 | 1,84,913 | 91,688 | 1,44,891 | |
| **మొత్తము డిమాండు** | | | | | | | **14,07,700** | |
| **సరిచేసిన డిమాండు** | | | | | | | **10,69,621** | |
| **మాఫీ చేయవలసిన డిమాండు (ఎర్రోనియస్) తేడా రూ.** | | | | | | | **3,38,079** | |

కనుక, పై తెలిపిన ప్రకారము CMA No.131/2011 లోని గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ది.01-04-2011 నుండి డిమాండును రూ.1,52,803/-లుగా (User చార్జీలతో కలిపి) సరిచేయుటకు, డిమాండు సరి చేసినచో ఇంటిపన్ను తేడా (Erroneous demand) రూ.3,38,079/- మాఫీ చేయుటకు మరియు అధిక డిమాండు వలన ది.04-11-2019 నాటికి ఉత్పత్తి అయిన వడ్డీ రూ.91,688/-లు మాఫీ చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.A6-138547/2011)

16/94- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వార్డ్ నెంబర్ 8, అసెస్మెంట్ నెంబర్ 1073135869 గల ఆస్థి M/s. Lingamaneni Estates & Projects Pvt.,Ltd. వారికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ నందు పార్కింగ్ స్థలమునకు పన్ను విధించినందున ఫీజు వసూళ్ళు చేసెడివారమనియు, ది.01-11-2019 నుండి పార్కింగ్ ఫీజు వసూలు చేయటలేదనియు సదరు ఆస్థి పన్ను నుండి పార్కింగ్ స్థలమునకు విధించిన పన్ను మినహాయింపు చేయవలసినదిగా అర్జీ దాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి సదరు ఆస్థినకు పార్కింగ్ ప్రదేశమునకు విధించిన పన్నును రూ.2,81,099/-లను మొత్తం పన్ను రూ.15,07,275/-లను మినహాయించుటకు, మరియు భవిష్యత్తులో నిబంధనను ఉల్లంఘించి పార్కింగ్ ఫీజు వసూళ్ళు చేసినట్లు కనుగొనిన యెడల రెండింతల ఆస్థి పన్నును అపరాధ రుసుముగా విధించు రీతిన ప్రతిపాదనను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము తీర్మానము నెంబర్.76, DT.9-01-2020 ద్వారా ఆమోదించి యున్నారు.

తదుపరి రెవిన్యూ Modules ను పరిశీలించిన పిదప, సదరు ఆస్థి మొత్తమునకు అనగా పన్ను మొత్తం రూ.15,07,275/-ల నుండి సోలార్ పవర్ ను సదరు భవనమునకు బిగించినందున, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 678/97 ననుసరించి ఆస్థి పన్నులో 10% తగ్గింపు ఈ కార్యాలయపు ఉత్తర్వులు Rc.A12-5993/2011, dt.01-02-2012 ద్వారా రిబేటు యిచ్చుట జరిగినది. సదరు రిబేటు అనంతరం పన్ను రూ.13,56,997/-లను యజమాని M/s. LEPL వారు చెల్లించుచున్నారు. అయితే ది.30-12-2019న స్థాయీ సంఘము వారికి పంపిన ప్రతిపాదనలో క్రితంలో యిచ్చిన రిబేటు పరిగణన లోనికి తీసుకొనకుండ పన్ను చూపించుట జరిగినది.

కావున M/s. LEPL, వార్డ్ నెంబర్ 8, Assessment No.1073135869 గల ఆస్థినకు ఉచిత పార్కింగ్ సౌకర్యము కల్పించుచున్నందున, సదరు పార్కింగ్ ప్రదేశమునకు పన్ను రూ.2,32,026/-లను వారి యొక్క పన్ను మొత్తం నికర పన్ను రూ.13,56,997/-ల (10% రిబేటు పోను) నుండి మినహాయించుటకు అదేవిధముగా భవిష్యత్తులో తిరిగి వాహనదారుల నుండి ఫీజు వసూళ్ళు చేసిన యెడల రెండింతల పన్ను అపరాధ రుసుముగా విధించుకొని వసూలు చేయు ప్రతిపాదనను పార్కింగ్ ఏరియాకు విధించిన పన్ను రూ.2,32,026/-లను మినహాయింపు చేయుటకు ఆఫీసు వారు చేయుచున్న సూచన చదవడమైనది.

(Rc.A12-138103/2019)

17/95- డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారి సర్క్యులర్ ఆర్.ఒ.సి.నెం. 11023/7/2018-J-sec (1899185/2018-J1), తేది:23-11-2018 ననుసరించి, పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజినీరింగు డిపార్టుమెంటు 1961 అప్రెంటీస్ యాక్టు క్రింద, విజయవాడ నగరపాలక సంస్థలో 18 మంది గ్రాడ్యుయేట్ ఇంజినీరు అప్రెంటీస్ లను ఒక సంవత్సరకాలము పాటు, నెలకు ఒక్కరికి రూ.22,920/- లు స్టైఫండ్ గా చెల్లింపు పద్ధతిపై తీసుకొనుట

జరిగినది. స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.657, తేది:19-02-2019 ద్వారా సదరు అంశమును ఆమోదించుట జరిగినది.

ది: 02-01-2019న విజయవాడ నగరపాలక సంస్థలో చేరిన 18 మంది గ్రాడ్యుయేట్ ఇంజినీరు అప్రెంటీస్ లలో 9 మంది రాజీనామా చేసిన విషయమును కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారికి లేఖ నెం.ఆర్.సి.సి.ఇ-106605/2015, ది.04-11-2019 మరియు 19-12-2019 ద్వారా తెలియపరచి ప్రస్తుతము అప్రెంటీస్ లుగా పని చేయుచున్న GEA లకు, ఒక సంవత్సర కాలము అప్రెంటీస్ పూర్తి అయిన సందర్భముగా వారి అప్రెంటీస్ షిప్ ను మరియొక సంవత్సరము పాటు పొడిగించుటకు మరియు క్రొత్తగా 9 మంది GEA లను నియామకము చేసుకొనుటకు గాను, ప్రభుత్వము వారి అనుమతిని పొంది ఈ ఆఫీసునకు కమ్యూనికేట్ చేయవల్సిందిగా కోరడమైనది.

లేఖ Roc.No.11023/7/2018-J Sec (1899185/2018-J1) తేది: 26-11-2019 ద్వారా కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారు కోరిన వివరణ రిపోర్టును కూడా, ఈ ఆఫీసు లేఖ నెం.Rc.CE-106605/2015, ది:19-12-2019 ద్వారా పంపుట జరిగినది.

కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, గుంటూరు వారి నుండి ఏ విధమైన ఉత్తర్వులు వచ్చి ఉండలేదని మరియు ఆ తదుపరి ముగ్గురు (3) GEA లు రాజీనామా చేసిన కారణముగాను మరియు విజయవాడ నగరపాలక సంస్థ నందు వున్న 20 అసిస్టెంటు ఇంజినీర్ల ఖాళీల దృష్ట్యా మరియు విజయవాడ నగరపాలక సంస్థ నందు చేపట్టిన పనుల దృష్ట్యా, ప్రస్తుతము పని చేయుచున్న 6 గురు Graduate Engineering Apprentices ల అప్రెంటీస్ షిప్ ను ది:02-01-2020 నుండి మరియొక 3 నెలల పాటు, పొడిగించుటకును మరియు ఒక్కొక్కరికి నెలకు స్టైఫండ్ గా రూ.22,920/- లు చెల్లించుటకు అగు ఖర్చు 22,920 X 6 X 3 = రూ.4,12,560/-లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు ఆమోదము మరియు అనుమతి కోరుచూ, స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది. (2019-20 రివైజ్డ్ బడ్జెట్ ఎస్టిమేట్ నందు రూ.8,25,120/-లు Graduate Engineering Apprentices ల స్టైఫండ్ నిమిత్తముగా చూపబడినది.)

(ఆర్.సి.సి.ఇ -106605/GEA/2015)

18/96- It is to submit that, Vijayawada Municipal Corporation propose to empanel the landscape architects for providing Architectural services to various landscape projects and development of Greenery and Beautification in Vijayawada City.

Accordingly, Expression of Interest (EoI) was invited from firms with accomplished experience in similar type of designing and after scrutiny the following firms were empanelled.

1. M/s Sar International Pvt. Ltd., Hyderabad
2. M/s Sri Green Landscape India Pvt. Ltd., Chennai
3. M/s Space ACE, Gurgaon
4. M/s Capital Engineering Consultancy Chennai Pvt. Ltd, Chennai.
5. M/s Locus, Bangalore

Further, the empanelled Landscape Architects were requested to furnish conceptual designs and drawings for conversion of Ajith Singh Nagar Dump Yard to park which was sanctioned under 14th Finance Commission Grant.

Accordingly, M/s SPACE ACE, Gurgaon were selected for preparation of DPR for the above work and LoA was issued to the firm with inanticipation approval of standing committee vide this office Lr.No.Rc.ACP-133595/2019-03, Dt.10-01-2020 for an amount of Rs.28,32,000/- (i.e., Rs.24.00 Lakhs + 18.00% GST) with DPR submission duration as 55 days. Further, agreement was concluded with the firm vide this office agreement No.CE-19/2019-20, Dt.29-01-2020.

Hence, the above subject is placed before the standing committee to ratify the action taken in issuing LoA to M/s SPACE ACE, Gurgaon for entrustment of DPR preparation.

(Rc.ACP-133595/2019-03)

19/97- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో గల వివిధ డివిజన్ల పర్యటనలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మరియు గౌరవ దేవాదాయ శాఖా మాత్యులు ప్రధాన రహదారులను వెడల్పు మరియు మరమత్తులు చేయు పనులను, కొండ ప్రాంతములలో మెట్లు, డ్రెయిన్లు, లాండింగ్స్, ర్యాంపులు మరియు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టవలసినదిగా కోరియున్నారు.

కావున క్రింద తెలిపిన పనులకు అంచనాలను తయారుచేయుట జరిగినది.

| S. No. | Name of the Work | Estimate Amount |
|---|---|---|
| 1 | Construction of Retaining wall at Pothina Adeyya street in 32nd Division Rc.E6-100955/2020 | 2051000.00 |
| 2 | Providing CC Road to Jaya Lakshmi Nagar Main Road in Old RR Pet of 49th Division Rc.E6-100960/2020 | 2074000.00 |
| 3 | Providing CC road to Netaji School road at 28th Division Rc.E6-100954/2020 | 2080000.00 |
| 4 | Providing CC road to Mahakallamma road at 49th division Rc.E6-100958/2020 | 2168000.00 |
| 5 | Providing CC Ramps and repairs to steps and drains at hill area and construction of new booster pump house in place of damaged pump house at Gandhibhavi in 38th divison Rc.E6-100962/2020 | 2190000.00 |
| 6 | Providing CC roads in Chittigari park side road, Salivarsha sangham road, Tata eswar road, Sarat babu Hospital side road Rc.E6-100956/2020 | 2235000.00 |

| | | |
|---|---|---|
| 7 | Repairs and Raising of CC roads to 1)Kondru Vari Street from Frizer peta Byepass road to Mothi Masjid Opp road 2)Kotaiah street from D.No.6-15-13/A 3) Providing Culvert gratings at Various loactions in 35th Divison<br>Rc.E6-100963/2020 | 2500000.00 |
| 8 | Providing CC Ramps and Repairs to existing steps, landings & drain & culverts raising in Lambadi Peta (Hill area)<br>Rc.E6-100964/2020 | 2580000.00 |
| 9 | Raising of CC roads at Koll farm cross roads in 27th division<br>Rc.E6-100957/2020 | 2607000.00 |
| 10 | Providing roads in Peetani Appalaswamy street. Rayana Chittibabu street, Rajagiri vari street, Yadavapuri vari street, Chanera street, Paidevari street, Palla Guravaiah street, Illipilla Narasimharao street, Vaddera Kalyanamandapam street, Lalirna Bar Opp. Street, Pothina Appanna street, Palla Kanakaiah area and construction of drain at Nehru Bomma centre in 34th Division<br>Rc.E6-143199/2019 | 3000000.00 |
| 11 | Construction of Community hall in Kumari palem junction in 25th division<br>Rc.E6-100969/2020 | 3000000.00 |
| 12 | Repairs and Raising of CC road to 1) Aabothula Appanna Pakala Road No-2 from Erfan street D.No.8-27-15 to Pedda sattar road 8-27-56 2)Dasari Vari Street (Aaru Pampula Bhavi)from Pedda sattar road to Ismail Street and 3) Govinda Swamy Street from Erfan street D.No-8-27-57 to 8-27-73 in 36 & 40th Divison in Circle-I area.<br>Rc.E6-100966/2020 | 3110000.00 |
| 13 | Providing BT road with hot mix process at Shadikhana road and Nehru road at 26th division.<br>Rc.E6-100970/2020 | 3217000.00 |
| 14 | Providing Repairs and renovation Fish Market complex at Kotha peta in 38th Division.<br>Rc.E6-100961/2020 | 3772000.00 |
| 15 | Repairs to Dhobhikhana roof shed & Wash tubs, platform and providing path ways, compound wall raising in Dhobikhana in 30th Division | 4100000.00 |
| 16 | Construction of Community hall in Cholera Hospital in 31st Division | 4620000.00 |
| 17 | Providing CC roads to Apna Bazar cross road connecting to Priyadharsini Colony in 28th Division | 4800000.00 |
| 18 | Construction of Steps, landings at Hill area and road at Cheruvu Centre in 33rd Division | 5000000.00 |
| 19 | Providing CC road along out fall drain from Sowmya theatre back side road to Sakthi industries road in KL Rao Nagar in 30$^{th}$ Division. | 2858000.00 |

కావున, పైన తెలిపిన పనులకు అంచనాలను తయారుచేయుట జరిగినది. అందులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ వారి జనరల్ నిధుల నుండి చేపట్టుటకు తయారు చేసిన ప్రతిపాదనలను కలెక్టర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ మరియు వి.యం.సి. స్పెషల్ ఆఫీసర్ ది.04.01.2020న ఆమోదము యిచ్చియున్నారు.

కావున కలెక్టర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ మరియు స్పెషల్ ఆఫీసర్, వి.యం.సి. ది.04.01.2020న ఇచ్చిన ముందస్తు అనుమతిని స్థాయీ సంఘము ధృవీకరణ నిమిత్తము ఉంచటమైనది. పైన తెలిపిన 19 పనులకు వేరు వేరుగా ఎదురుగా తెలిపిన అంచనాలకు పరిపాలనా ఆమోదము కొరకు సమర్పించడమైనది.

(Rc.E6- 143199/2019)

20/98- Read the Office note for according permission for renewal of the lease period of the shops / platforms in the following complexes owned by Vijayawada Municipal Corporation which are below 25 years of maximum lease period and to be renewed on completion of 3 years of the existing lease period on enhancement of 33 1/3% + GST @ 18%, in terms of the instructions issued by the Government letter Roc.No.1148/2015/J1, Dt.11-02-2015 as mentioned in the statement annexed.

| S. No. | Asset Code Nos. | **Complex No. &** Name of the Complex | Total No.of Shops to be renewed | No.of Spells |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | 19178 | Ghantasala Venkateswara Rao Commercial Complex | 1 | 1 |
| 2 | 19823 | Kaleswara Rao MC General Market Shopping Complex | 38 | 2 |
| 3 | 020559 | Kakaraparthi Bhavannarayana Commercial Complex | 13 | 2 |
| 4 | 19883 | Padharthi Sundaramma High School Shopping Complex | 10 | 1 |
| 5 | 19888 | Gandhiji Mini Cloth Market | 17 | 2 |
| 6 | 020550 | Chittinagar Market Commercial Complex | 24 | 1 |
| 7 | 020585 | New Kaleswara Rao General Market | 221 | 2 |
| 8 | 020584 | Hanumantharaya Fish Market | 121 | 1 |
| 9 | 020557 | Wholesale Flower Market | 1 | 1 |
| 10 | 62 | Vijayawada Municipal Corporation Canteen | 1 | 1 |
| 11 | 63 | DWACUA Bazar Stall at KBN Complex | 1 | 1 |
| | | **Total:** | 448 | |

(N1-117303/2018 – E.No.165434)

21/99- విజయవాడ నగరపాలక సంస్థకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారు 10 స్కిడ్ స్టీర్ లోడర్లు, 6 డీసిల్టింగ్ మిషన్లు మరియు 3 చిన్న జెట్టింగ్ మిషన్ వాహనాలు అందజేసినారు. పైన తెలియజేసిన / అందజేసిన వాహనాలను విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగాలలో, రోడ్ మార్జిన్ క్లీనింగ్ కొరకు, డ్రైన్లు క్లీనింగ్ కొరకు మరియు ఆయా సంబంధిత పనులకు గాను ఈ వాహనాలను ఉపయోగించుకొనడం జరుగుచున్నది.

స్కిడ్ స్టీర్ లోడర్లు, డీసిల్టింగ్ మిషన్లు మరియు చిన్న జెట్టింగ్ మిషన్లు మిక్కిలి అవసరమైనందున 12 నెలలు అనగా ది: 01.04.2020 నుండి 31.03.2021 కాలంపాటు నిర్వహణకు ఆపరేటర్ల యొక్క వేతనాలను 2019-2020 సంవత్సరం SoR ప్రకారముగా అంచనాలను ఈ క్రింది విధంగా తయారు చేయడమైనది.

| *క్రమ సంఖ్య* | *సిబ్బంది* | *01-04-2020 నుండి 31-03-2021 వరకు* | *నిర్ణయించబడిన వేతనం రూ.* | *అంచనామొత్తము రూ.* |
|---|---|---|---|---|
| 1 | 14 వాహనాలు (స్కిడ్ స్టీర్ లోడర్లు, డీసిల్టింగ్ మిషన్లు మరియు చిన్న జెట్టింగ్ మిషన్లు) | 14 వాహనాలు X 365 రోజులు = 5,110 పని దినములు | 534.00 **రోజునకు / షిఫ్ట్ నకు** | 27,28,740.00 |
| | | | | **27,28,740.00** |
| | Add ప్రొవిడెంటు ఫండ్ @ 13.00% | | | 3,54,736.00 |
| | Add ఇయస్ఐ @ 3.25 % | | | 88,684.00 |
| | కాంట్రాక్టు ప్రీమియం @ 5% | | | 1,36,437.00 |
| **మొత్తము** | | | | 33,08,597.00 |
| **లేక మొత్తము** | | | | **33,09,000.00** |

కావున, పైన పేర్కొనబడిన 14 వాహనాలు (స్కిడ్ స్టీర్ లోడర్లు, డీసిల్టింగ్ మిషన్లు మరియు చిన్న జెట్టింగ్ మిషన్లు) 12 నెలలు కాలంపాటు నిర్వహణకు ఆపరేటర్ వేతనాలు వ్యయం రూ.33.09 లక్షలు మంజూరు చేయుటకు పరిపాలన ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారికి వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(ఆర్ .సి. వి2-103359/20)

22/100- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు రోజు వారీ కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న 14 మంది డ్రైవర్లను మరియు 07 మంది క్లీనర్లు శానిటేషన్ వాహనాలకు అనగా బిగ్ టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లసర్లు మొదలగు వాహనములపై SCR NO.651, Dt:19-2-2019 ప్రకారముగా పని చేయుచున్న వారి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది. 31.03.2020 నాటికి ముగియుచున్నది. కావున ఈ 14 మంది డ్రైవర్లను మరియు 7 మంది క్లీనర్లను మరొక్క 12 నెలలు అనగా ది:01.04.2020 నుండి 31.03.2021 వరకు వినియోగించుకొనుటకు గాను అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయటమైనది.

| క్రమసంఖ్య | సిబ్బంది | 01-04-2020 **నుండి** 31-03-2021**వరకు** | **నిర్ణయించబడిన వేతనం రూ.** | **అంచనా మొత్తము** |
|---|---|---|---|---|
| **1** | డ్రైవర్లు (14) | 14 X 365 రోజులు = 5,110 పని దినములు | 570 **రోజునకు** | 29,12,700.00 |
| **2** | క్లీనర్లు (7) | 7 X 12 నెలలు = 84 నెలలు | 12,000 నెల**కు** | 10,08,000.00 |
| | | | | **39,20,700.00** |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 1,27,423.00 |
| Add ప్రోవిడెంటుఫండ్ @ 13.00% | | | | 5,09,691.00 |
| **కాంట్రాక్టు కమిషన్@ 5%** | | | | 1,96,035.00 |
| **మొత్తము** | | | | **47,53,849.00** |
| **లేక మొత్తము** | | | | **47,54,000.00** |

కావున పైన పేర్కొనబడిన 14 మంది డ్రైవర్లను మరియు 07మంది క్లీనర్లు 12 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, G.O.Rt.No.30, ది.18-01-2019 నందు కనీస వేతనము రూ.12,000/- లుగా ఉన్నందున హెల్పర్లు మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ.12,000/- చెల్లించుటకు మరియు స్కిల్డ్ వర్కర్లకు SoR 2019-2020 ప్రకారముగా రోజుకు రూ.570/- చొప్పున వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం అనగా రూ.47,54,000/- మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘం వారిఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.వి2-102123/2020)

23/101- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు రోజువారీ కాంట్రాక్టు పద్దతిపై 56 మంది కాంట్రాక్టు క్లీనర్లు చెత్త తరలించు శానిటేషన్ వాహనాలకు అనగా బిగ్ టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లసర్లు S.C.R నెం.51, ది.30-10-2019 ప్రకారముగా పనిచేయుచున్న వారి యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.31.03.2020 నాటికి ముగియుచున్నది. కావున ఈ 56 మంది కాంట్రాక్టు క్లీనర్లను మరొక్క 6 నెలలు పాటు అనగా ది:01.04.2020 నుండి 30.09.2020 వరకు వారి యొక్క సేవలను వినియోగించుకొనుటకు గాను అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01-04-2020 నుండి 30.09.2020 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | క్లీనర్లు (56) | 56 X 06 నెలలు = 336 పని నెలలు | 12,000/- ఒక నెలకు | 40,32,000/- |
| | | | | **40,32,000/-** |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 1,31,040/- |
| Add ప్రోవిడెంటుఫండ్ @ 13.00% | | | | 5,24,160/- |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% | | | | 2,01,600/- |
| **మొత్తము** | | | | **48,88,800/-** |
| **లేక మొత్తము** | | | | **48,89,000/-** |

కావున పైన పేర్కొనబడిన 56 మంది కాంట్రాక్టు క్లీనర్లను మరొక్క 6 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, G.O. Rt. No.30, ది.18-01-2019 నందు కనీస వేతనము రూ.12,000/- లుగా ఉన్నందున క్లీనర్లు మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ.12,000/- చొప్పున వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం రూ.48,89,000/- మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ .సి. వి2-102121/2020)

24/102- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో మెకానిక్ సెక్షన్ నందు రోజువారీ కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుచున్న 22 మంది మెకానిక్స్, వెల్డర్ & హెల్పర్స్ S.C.R నెం.654, ది.19-02-2019 ప్రకారముగా పనిచేయుచున్న వారి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది:31.03.2020 నాటికి ముగియుచున్నది. కావున సదరు 22 మంది సిబ్బందిని మరొక్క 12 నెలలు అనగా ది: 01.04.2020 నుండి 31.03.2021 వరకు వారి యొక్క సేవలను వినియోగించుకొనుటకుగాను అంచనాలు ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమసంఖ్య | సిబ్బంది | 01-04-2020 నుండి 31-03-2021 వరకు | రోజునకు / నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తమురూ. |
|---|---|---|---|---|
| 1 | మెకానిక్స్ (18) | 18 X 365రోజులు = 6,570 పని దినములు | 530/-ఒక **రోజునకు** | 34,82,100.00 |
| 2 | హెల్పర్లు (4) | 4 x 12 నెలలు = 48 పని నెలలు | 12,000/-ఒక నెలకు, ఒక్కరికి | 5,76,000.00 |
| | | | | **40,58,100.00** |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 1,31,888.00 |
| Add ప్రోవిడెంటు ఫండ్ @ 13.00% | | | | 5,27,553.00 |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% | | | | 2,02,905.00 |
| **మొత్తము** | | | | 49,20,446.00 |
| **లేక మొత్తము** | | | | **49,21,000.00** |

కావున, పైన పేర్కొనబడిన 22 మంది మెకానిక్స్, హెల్పర్స్ 12 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, G.O.Rt.No.30, ది.18-01-2019 నందు కనీస వేతనము రూ.12,000/-లుగా ఉన్నందున హెల్పర్లు మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ.12,000/- చెల్లించుటకు మరియు స్కిల్డ్ వర్కర్లకు SoR-2019-2020 ప్రకారముగా రోజుకు రూ.530/- చొప్పున వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన అంచనా వ్యయం రూ.49,21,000/-మంజూరు చేయుటకు మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి. వి2 - 101830/2020)

25/103- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు రోజువారీ కాంట్రాక్టు పద్ధతిపై 32 మంది, ఎయిర్ టెక్, జే.సి.బి & ప్రోక్లైనర్ ఆపరేటర్లు మరియు హెల్పర్లు S.C.R నెం.656, ది.19-02-2019 ప్రకారముగా పనిచేయుచున్న వారి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది:31.03.2020 నాటికి ముగియుచున్నది. కావున, ఈ 32మంది సిబ్బందిని మరొక్క 8 నెలలు అనగా ది:01.04.2020 నుండి 30.11.2020 వరకు వారి యొక్క సేవలను వినియోగించుకొనుటకు గాను అంచనాలు ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమసంఖ్య | సిబ్బంది | 01-04-2020 నుండి 30.11.2020 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | ఆపరేటర్లు (24) | 24 X 244రోజులు = 5856 పని దినములు | 570 **రోజునకు** | 33,37,920/- |
| 2 | హెల్పర్లు (8) | 8 x 8నెలలు = 64 పని నెలలు | 12,000/- ఒక నెలకు, ఒక్కరికి | 7,68,000/- |
| | | | | **41,05,920/-** |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 1,33,442/- |
| Add ప్రొవిడెంటుఫండ్ @ 13.00% | | | | 5,33,770/- |
| కాంట్రాక్టు కమిషన్ @ 5% | | | | 2,05,296/- |
| **మొత్తము** | | | | **49,78,428/-** |
| **లేక మొత్తము** | | | | **49,79,000/-** |

కావున, పైన పేర్కొనబడిన 32 నెం.(ఆపరేటర్లు (24) & హెల్పర్లు (8)) 8 నెలలు పాటు వీరి సేవలు వినియోగించుటకు, G.O.Rt.No.30, ది.18-01-2019 నందు కనీస వేతనము రూ.12,000/-లుగా ఉన్నందున హెల్పర్లు మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ.12,000/- చెల్లించుటకు మరియు స్కిల్డ్ వర్కర్లకుబ SoR 2019-2020 ప్రకారముగా రోజుకు రూ.570/- చొప్పున వేతనము చెల్లించుటకు అనుమతిని కోరుతూ, పైన పేర్కొనిన

అంచనా వ్యయం రూ.49,79,000/- మంజూరు చేయుటకు నున్నూ, మరియు సదరు మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ ఆ మేరకు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V2-101898/2020)

26/104- విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో సెక్షన్ నందు వెహికల్స్ కు పంచర్లు వేయుటకు గాను 10 మంది సభ్యులు గల CMEY గ్రూపు అయిన శ్రీసాయి యువజన సంఘం వారు ది:12/2007 సం. నుండి పని చేయుచున్నారు. సదరు CMEY గ్రూపు వారికి వేతనాలు PH సెక్షన్ లోని డ్వాక్వా / CMEY సిబ్బందిని S.C.R నెం.653, ది.19.02.2019 ప్రకారముగా పని చేయుచున్న వారి యొక్క కాలపరిమితి ది:31.03.2020 నాటికి ముగియుచున్నది. సదరు 10 మంది డ్వాక్వా / CMEY సిబ్బంది యొక్క సేవలు ఆవశ్యకత దృష్ట్యా మరొక్క 12 నెలలు అనగా ది: 01.04.2020 నుండి 31.03.2021 వరకు వారి యొక్క సేవలను వినియోగించుకొనుటకు గాను అంచనాలు ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | **01-04-2020 నుండి 31-03-2021 వరకు** | **నెలకు నిర్ణయించబడిన వేతనం రూ.** | అంచనా మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | హెల్పర్లు (10) | 10 x 12 **నెలలు** = 120 **పని నెలలు** | 12,000.00 | 14,40,000.00 |
| Add ఇయస్ఐ @ 3.25 % | | | | 46,800.00 |
| Add ప్రొవిడెంటుఫండ్ @ 13.00% | | | | 1,87,200.00 |
| **మొత్తము** | | | | **16,74,000.00** |

కావున, పైన పేర్కొనబడిన విధముగా “శ్రీసాయి యువజన సంఘం” CMEY గ్రూపుకు ది:01-04-2020 నుండి 31.03.2021 వరకు వేతనాలను G.O.Rt.No.30, ది.18-01-2019 నందు కనీస వేతనము రూ.12,000/- లుగా ఉన్నందున హెల్పర్లు మరియు అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ.12,000/- చెల్లించుటకు అనుమతిని కోరుతూ, అంచనా వ్యయం రూ.16,74,000/-మంజూరు చేయుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc. V2-101934/2020)

27/105- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు రోజువారీ కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న12 మంది డ్రైవర్లను మరియు 10 మంది క్లీనర్లు శానిటేషన్ వాహనాలపై అనగా బిగ్టిప్పర్లు, స్మాల్ టిప్పర్లు మరియు డంపర్ ప్లసర్లు మొదలగు వాహనములపై SCR NO.652,

ది.19-2-2019 ప్రకారముగా పని చేయుచున్న వారి యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.31.03.2020 నాటికి ముగియుచున్నది. కావున ఈ 12 మంది డ్రైవర్లను మరియు 10 మంది క్లీనర్లను మరొక్క 12 నెలలు అనగా ది:01.04.2020 నుండి 31.03.2021 వరకు వినియోగించుకొనుటకుగాను అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయటమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01-04-2020 **నుండి** 31-03-2021 వరకు | నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనామొత్తము |
|---|---|---|---|---|
| 1 | డ్రైవర్లు (12) | 12 X 365 రోజులు = 4,380 పని దినములు | 570 **రోజునకు** | 24,96,600.00 |
| 2 | క్లీనర్లు (10) | 10 X 12 నెలలు = 120 నెలలు | 12,000 నెల**కు** | 14,40,000.00 |
| | | | | **39,36,600.00** |
| | | Add ఇయస్ఐ @ 3.25 % | | 1,27,940.00 |
| | | Add ప్రోవిడెంటుఫండ్ @ 13.00% | | 5,11,758.00 |
| | | **కాంట్రాక్టు కమిషన్ @ 5%** | | 1,96,830.00 |
| | | **మొత్తము** | | 47,73,128.00 |
| | | **లేక మొత్తము** | | **47,74,000.00** |

